821) ముఖారి

ప॥ ఎక్కువ తక్కువ లేవి యిందరిలోపల నేను। చిక్కి హరి నీవు పెద్దసేసితివి గాక॥

చ॥ తెలియ నిందరివంటి దేహమే యిది గాదా। పొలసి దొరతనము పొదిగీ గాక।
మలమూత్రములు రక్తమాంసము లొక్కటె కావా। కలిమి లేములు ముందు కాననియ్యవు గాక॥

చ॥ చేపట్టి యిందరివంటి జీవుడ నే గానా। పాపపుణ్యములు నన్ను బరచీ గాక।

**************************************************************************************************************



**************************************************************************************************************

యేపొద్దు లోకములోని యింద్రియము లివే కావా। తీపులు మరపి నన్ను దిమ్మరేచీ గాక॥

చ॥ కైకొని యిందరివంటి కర్మమే సేయగ గాదా। యీకడ సంపదలు నన్నే బంచీ గాక।
పైకొని శ్రీవేంకటేశ భక్తియొక్కటె కాదా। యేకడనైనా నన్ను యీడేర్చు గాకా॥